# గణతంత్ర పరేడ్‌కు విద్యార్థి ఎంపిక

రుషికొండ(సాగర్‌నగర్),న్యూస్‌టుడే: గాయత్రీ విద్యా పరిషత్(జీవీపీ)కళాశాలకు చెందిన విద్యార్థి కె.సురేంద్ర 13 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ విభాగం నుంచి అమరావతి(విజయవాడ) ప్రాంతంలో జరగనున్న గణతంత్ర వేడుకల్లో (ఆర్‌డీసీ-రిపబ్లిక్ డే, పరేడ్) పాల్గొనడానికి అర్హత సాధించారు. ఈ మేరకు జీవీపీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.మధుకర్‌పట్నాయక్, వ్యాయామ విభాగం సంచాలకులు లెఫ్టినెంట్ ఆర్.బి. అనంతరావు గురువారం వెల్లడించారు. ఈ క్రమంలో 13 ఆంధ్ర బెటాలియన్‌కు సంబంధించి ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో ఎంపికైన నలుగురిలో జీవీపీలో బీకాం విద్యార్థి సురేంద్ర ఒకడన్నారు. శుక్రవారం నుంచి ఈ నెల 25వ తేదీ వరకు వరకు జరగనున్న పరేడ్ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటాడన్నారు. తొలిసారిగా రాజధాని అమరావతి(విజయవాడ) ప్రాంతంలో జరగనున్న ఈ వేడుకల్లో పాల్గొనడానికి సురేంద్ర అర్హత సాధించడం అభినందనీయమన్నారు.



సురేంద్రను అభినందిస్తున్న ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.మధుకర్ పట్నాయక్ తదితరులు